మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నర్సాపూర్‌లో అధికారులు రైస్ మిల్లుల తనిఖీ

**నర్సాపూర్, జూలై 23, ప్రభాతవార్త :** నర్సాపూర్ మండలంలోని పలు రైస్‌మిల్లులను మంగళవారం సివిల్ సప్లయ్ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన అధికారుల టీములుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులకు ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం కు బదులు గా రైస్‌మిల్లర్లు ఇచ్చిన కోటా బియ్యం చెల్లించారా రైసు మిల్లుల్లో ఎంత ధాన్యం ఉందని ఇంకా ఎంత చెల్లించాల్సి ఉందని తదితర విషయాలను రికార్డులను పరిశీలించి తనిఖీ లు చేశారు. ఈ సందర్భంగా డిఎం సివిల్ హరిప్రియ మాట్లాడుతూ సివిల్‌సప్లయ్ కమీషనర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాలోని 23 రైస్ మిల్లులను డివిజన్ పరిధిలోని 6 రైస్ మిల్లులను సివిల్‌సప్లయ్, రెవెన్యూ, పోలీస్ శాఖల కు చెందిన అధికారులు టీములుగా ఏర్పడి పలు రైస్‌మిల్లులను తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ తనిఖీలు చేసిన వారిలో నర్సాపూర్ జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ లు కమలాద్రి, జ్ఞానజ్యోతి,ఆర్ఐ సిద్దిరాంరెడ్డి, సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ పుష్పరాజ్ లతో పాటు ఆయా శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్ పేరుతో సైబర్ మోసం

**పటాన్‌చెరు, జూలై 23, ప్రభాతవార్త:** స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో సుమారు కోటి రూపాయల సైబర్ మోసం జరిగిన ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీఆర్ (గ్రాండియా గేటెడ్ కమ్యూనిటిలో నివాసముండే జీవీవాద నాగార్జున(36)ను నాదియ కమింగ్ అనే మహిళ వాట్సాప్ ద్వారా పంపిన మెసేజ్‌లో స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించి సుమారు రూ.99,78,526.70(సుమారు కోటిరూపాయలు) ఇన్వెస్ట్‌మెంట్ చేశాడు. తరువాత అతను మోస పోయానని అని గ్రహించి అతను 1930 నెంబర్ ద్వారా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగా తక్షణమే స్పందించిన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 24లక్షల రూపాయలను వివిధ ఫ్రాడ్ (ఫ్రాడ్‌స్టర్స్) అకౌంట్‌లలో నిలిపారు. ఇలాంటి మోసాలకు గురైన వ్యక్తులు సకాలంలో 1930ను సంప్రదించవలసిందిగా సూచించారు.



సంగుపేట వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

### వనమహోత్సవంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**జోగిపేట, జూలై 23, ప్రభాతవార్త:** మన భవిష్యత్ తరాలు మంచి వాతావరణంలో జీవించాలంటే ప్రతిఒక్కరూ మొక్కలను బాధ్యతగా నాటడంతోపాటు సంరక్షించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సంగుపేట వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వనమహోహత్స వం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు పెంచటం ద్వారానే పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడవచ్చుని పేర్కొన్నారు. మొక్కలను పెంచడాన్ని అలవాటు చేసుకోవాలని, విద్యార్థులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రభుత్వం మొక్కల పెంపకాన్ని ఛాలెంజ్‌గా తీసుకుందని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులతో ఆమె పలు విషయాలపై చర్చించారు. కళాశాలలో అందు తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. చక్కగా చదువుకోవాలని, ఈ దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఉద్యోగాల గురించి బెంగపడొద్దని, ముందు తమలోని ప్రతిభాపాటవాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఆర్డీవో పాండు, అందోలు తహశీల్దారు ఐ.వి.భాస్కర్, ఎంపిడివో రాజేష్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల స్పందన పాల్గొన్నారు.

## మహిళలకు హక్కులపై అవగాహన అవసరం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ జడ్జి రమేష్



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్త సెక్రెటరీ జడ్జి రమేష్

**జోగిపేట, జూలై 23, ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో మహిళలకు తమ హక్కులపై అవగాహన అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్త సెక్రెటరీ, సీనియర్ జడ్జి రమేష్ అన్నారు. మంగళవారంనాడు జోగిపేటలోని మండల పరిషత్ కారాయలయంలో మిషన్ శక్తి-100 రోజుల కార్యక్రమంలో అంగాన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీ కార్యకర్తలు లింగనిర్ధారణ జరగకుండా చూడాలని తెలిపారు. బాలబాలికలకు సమాన అవకాశాలు కలిగి ఉన్నారని, ప్రతీ చట్టము, హక్కులపై గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటుచేసి తెలియచేయాలన సూచించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ గ్రామం లోని పిల్లల ఆరోగ్యం,విద్య విషయంల ప్రత్యేక శ్రద్ధ అవసర మన్నారు. పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి లలితకుమారి మాట్లాడుతూ పిల్ల లకు ఉన్న ప్రతి సేవలను అందించాలని, బాల్య వివాహాలు అడ్డుకోవాలన్నారు. ఇలాంటి వాటికోసం ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నెంబర్స్ 181, 1098 గురించి వివరించాలన్నారు. చదువుతోపాటు రక్షణకూడా అవసరం అని సూచించారు.కార్యక్రమంలో సిఐ అనిల్‌కుమార్, సిడిపివో ప్రియాంక, ఎపిడివో రాజేష్, మున్సిపల్ కమీషనర్ తిరుపతి, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, డిసిపివో రత్నం,సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఎంపిడివో బదలీ

**కొల్చారం, జూలై 23, ప్రభాతవార్త:** ఇన్‌చార్జి ఎంపీడీవోగా, ఎంపీవో గా పనిచేసిన లక్ష్మీ నర్సింహులు మంగళవారం బదిలీపై మనోహరబాద్ మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింలు మాట్లాడుతూ మండలంలో ఇంతకాలం పనిచేసిన తనకు సహకరించిన ప్రజా ప్రతినిధు లకు, సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలి

### సిపి డా. అనురాధ

**సిద్దిపేట అర్బన్, జూలై 23,ప్రభాతవార్త :** నంగునూర్ మండలం రాజగోపాల్‌పేట పోలీసు స్టేషన్ ఎస్‌ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అసిఫ్ మంగళవారం సిద్దిపేట సీపీ కార్యాలయంలో సీపీ డా. అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. అలాగే తొగుట పోలీసు స్టేషన్ నూతన ఎస్‌ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన వి.రవికాంత్‌రావు సీపీ డా॥అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా సీపీ డా॥అనురాధ మాట్లాడుతూ శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందించాలన్నారు. గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని అదేశించారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు.



సీపీ అనురాధకు పూలమొక్కను అందిస్తున్న ఎస్ఐ మహ్మద్ అసిఫ్

# చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**కోహేడ, జూలై 23, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. మండల పరిధిలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. గ్రంథాలయంలో ఉన్న గ్రామర్ పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను అదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేసిన బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ వాటికి తాళం వేసుకున్నారని హెచ్ఎం తెలిపారు. దీ ంతో కలెక్టర్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి తెరిపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులకు బాలమృతం,కోటిగుడ్లు, ఇతర పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రతినెల ఎత్తు, బరువు చూడాలన్నారు. కిచెన్ షెడ్‌ను పరిశీలించి ఇబ్బంది ఉండడంతో రేకుల షెడ్ నిర్మించాలని పిఆర్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డిని అదేశిం చారు. మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. అలాగే సోమరంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శిచారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా చూడాలన్నారు. అలాగే విద్యార్థులు లేక 2 ఏళ్ల నుంచి మూతపడిన పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడు అధికారులు విద్యార్థులను చేర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు పూలబొకేతో స్వాగతం పలికారు. పాఠశాలలో పిల్లలతో కలిసి మొక్కలు నాటారు. పాఠశాలకు అవసరమైన తాగునీరు, కాంపౌడ్‌వాల్, మరమ్మ తులు చేయిస్తానని తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**బెజ్జంకిలో...**

విద్యార్థులు లేక 15 ఏళ్లుగా మూతపడిన మండల పరిధిలోని పోతారం పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంతో సందర్శించారు.

మూతపడిన పాఠ శాలను తెరిపించిను ఉపాధ్యాయులను కలెక్టర్ అభి నందించారు. పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ మహతిలక్ష్మీ, విద్యాశాఖ సెక్టార్ల అధికారులు రామ స్వామి, రంగనాథ్, కమ్యూనిటి నోబలైజర్ పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కబేలాకు తాళం వేయిస్తున్న ఆలయ ఈఓ, ఎస్ఐలు

## కబేలా కయ్యం-గేటుకు తాళం..ఏడుపాయల్లో ఉద్రిక్తత

**పాపన్నపేట, జూలై 23, ప్రభాతవార్త:** ఏడుపాయల్లో రాజుకున్న కబేలా కయ్యం రోజు రోజుకు నెలకొంటున్న ఉద్రిక్తలు చివరకు గేటుకు తాళం వేసే పరిస్థితికి దారితీసింది. కబేళా కాంట్రాక్టర్ కోర్టును ఆశ్రయించడంతో ఆలయీఓ క్రిష్ణప్రసాద్, ఎస్ఐ నరేష్‌తోకలిసి గేటుకు తాళం వేసిన సంఘటన మంగళ వారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలో ప్రసిద్ది చెందిన ఏడుపాయల్లో జంతు బలి నిషేదం ఉంది, కాని వేలాది భక్తులు అనునిత్యం మేకలు, గొర్రెలు కోసుకుంటూ విందులు చేసుకుంటారు. దీంతో దేవాలయానికి కొంత ఆదాయం సమకూర్చాలని, పరిసరాల పారిశుద్యం కాపాడాలని యోచించిన అప్పటి పాలక వర్గం చైర్మన్ నాటి ప్రజా ప్రతినిధులు కలిసి మెదక్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్‌కు కబేలా నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు.ఈ మేరకు 2019లో ఆ కాంట్రాక్టర్ బేలా కోసం తన స్వంత ఖర్చులతో ఏడుపాయల్లో ఓ భవనాన్ని నిర్మించారు. ఒక మూగ జీవనం కట్ చేయడానికి రూపాయలు 25 చొప్పున దేవస్థానానికి చెల్లిస్తూ 5 ఏళ్లపాటు కబేలా నిర్వహించుకోవాలని ధర్మ కర్తలు తీర్మానించారు. అయితే 10 కిలోల లోపు బరువుగల జీవానికి రూ. 400, 20 కిలోల లోపు బరువు ఉంటే 500, 20 కిలోల పైన బరువు ఉంటే 600 రూపాయలను భక్తుల వద్ద నుంచి కాంట్రాక్టర్ వసూలు చేసుకోవచ్చని తీర్మానించారు. గత తీర్మానం ప్రకారం తనకు ఇంకా 5 నెలల గడువు ఉందంటూ కాంట్రాక్టర్ కోర్టు మెట్టెక్కాడు. కబేలాను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నించడంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో ఇఓ క్రిష్ణ ప్రసాద్ పోలీసుల సహకారంతో కబేలాకు తాళం వేశారు. ఈ విషయమై ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్ మాట్లాడుతూ ఒక నెలలో సుమారు 1500 మేకలు కోస్తారని, దాని వల్ల ఆలయానికి 40వేలకు పైగా ఆదాయం రావాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్ నిర్వహించిన 54 నెలలకు సంబంధించి 20 లక్షల ఆదాయం రావాల్సి ఉందన్నారు. నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు వసూలు చేసి భక్తులను దోపిడి చేయడంతో ధర్మకర్తలు, అధికారలు తీర్మానం మేరకు కబేలా కాంట్రాక్టర్‌ను తొలగించామన్నారు. ఈఓ క్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వివాదం కోర్టు వరకు వెల్లడంతో పాటు ఇటీవల కొన్ని రోజులుగా కబేలా వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో కబేలా మూసివేశామని తెలిపారు.

**అధిక రుసుము వసూళ్లంటూ... ఆందోళకు దిగిన గ్రామస్థులు...**

మేకల కట్ చేసే క్రమంలో భక్తుల నుంచి కాంట్రాక్టర్ విచ్చల విడిగా డబ్బులు వసూలు చేస్తున్నాడంటూ ఆరోపిస్తూ మార్చి 31న నాగ్సాన్‌పల్లి గ్రామస్థులు ఏడుపాయల్లో ఆందోళనకు దిగి కబేళాకు తాళం వేసి తామే వసూలుకు దిగిని విషయం పాఠకులకు విధితమే. దీంతోపాలక వర్గం చైర్మన్ బాలగౌడ్, ధర్మకర్తలు మండల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఐదేళ్ల కాలంలో జీవానికి రూపాయలు 25 చొప్పున చెల్లించాల్సి న కాంట్రాక్టర్ నయాపైస చెల్లించలేదని, నిర్ణయించిన ధరల కన్నా మూగ జీవాలకు ఎక్కువ వసూలు చేస్తున్నాడంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## స్మిత సబర్వాల్ వాఖ్యలు సరికాదు

### -మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, జూలై 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగాల్లో వికలాంగుల కోటాపై స్మిత సబర్వాల్ అనుచిత వాఖ్యలు సరికదాని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ ప్రతిభ ఎవరి సొత్తు కాదని, వైకల్యాలు శక్తి సమార్థ్యాలు మేదో శక్తిపై ప్రభావం చూపిస్తాయని ఐఎఎస్ అధికారి స్మిత సబర్వాల్ గుర్తించకపోడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. బ్రెయిలి లిపిని అందించిన లూయిస్ బ్రేయిలీ మొదలు కుని అనేక మంది సివిల్ సర్వేట్లే అన్న నిజం స్మిత సబర్వాల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. స్మిత సబర్వాల్ చేసిన వాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, బహిరంగంగా వికలాంగులకు క్షమాపణలు చెప్పాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## డంపింగ్‌యార్డును అడ్డుకున్న గ్రామస్థులు

### గ్రామ సమీపంలో వద్దంటూ అధికారులను తిప్పి పంపిన గ్రామస్థులు

**హత్నూర, జూలై 23, ప్రభాతవార్త:** గ్రామసమీపంలో డంప్‌యార్డు వద్దంటూ మంగళవారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామస్థులు,అధికారులను అడ్డుకున్నారు.హత్నూర మండలం గుండ్లమాచునూర్,ఆరుట్ల గ్రామాల సరిహద్దు లో సంగారెడ్డి మున్సిపాలిటికి సంబందించిన డంప్‌యార్డు ఏర్పాటుకు సమారు పదిఎకరాల స్థలంను ఎంపిక చేశారు.ఇందులో డంప్‌యార్డు ఏర్పాటకు సంగారెడ్డి మున్సిపల్ సిబ్బంది రాగా,వారిని సోమవారం గ్రామస్థులు అక్కడి నుండి వారిని తిప్పి పంపించారు.మంగళవారం మున్సిపల్ అధికారులు,హత్నూర,కంది తహసిల్దార్, సంబందిత అధికారులు రావడంతో గ్రామస్థులు పెద్ద ఎత్తున చేరకొని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. గ్రామం సమీపంలో ఎట్టి పరిస్థితిలో డంప్‌యార్డు ఏర్పాటుకు ఒప్పుకునేది లేదంటూ,అందోళన చేశారు. మున్సిపల్ అధికారులు,గ్రామస్థులకు ఎంత నచ్చచెప్పిన ప్రయోజనం లేక పోయింది. డంప్‌యార్డును అడ్డుకనేందుకు,అందోళనలు చేయడానికైన, నిరహర దీక్షలు చేయడానికైన సిద్ధంగా ఉన్నామని, గ్రామస్థులు స్పష్టంచేశారు.ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో సతమతమవుతున్నామని,డంప్‌యార్డుతో మరిన్ని ఇబ్బందులు ఏదుర్కోవలసి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామస్థులు అందోళనతో అక్కడికి వచ్చిన అధికారులు చేసేదిలేక వెనుతిరిగి వెళ్ళారు. ముందస్తు చర్యగా హత్నూర, సంగారెడ్డి రూరల్ ఎస్.ఐలు తమ సిబ్బందితో అక్కడికి చేరకున్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

# ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**కౌడిపల్లి, జూలై 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ తృతీయ వార్షికోత్స వంలోభాగంగా మంగళవారం జమదగ్ని ఎల్లమ్మ దేవతుల కళ్యాణోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పూరోహితులు కోలచల సుమన్ శర్మ వేదమంత్రాల నడుమ శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాల తో అలంకరించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలను గౌడ సంఘం అధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో జరిపించారు. ఒగ్గు కళాకారుడు శేఖర్ బృందం ఆధ్వర్యంలో ఏడు ఆంతస్థుల బోనం, ఎర్కల బుట్టి, కల్లు ఘట్టంను ఆలయంకు భారీగా ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకువచ్చి, భక్తుల కోలహలం నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, టిపిసిసి మెదక్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, కార్యదర్శి, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, మహిళ విభాగాపు నాయకులు చిలుముల సుహాసిన్‌రెడ్డి, చిలిపిచెడ్ మాజీ జెడ్పిటీసి చిలుముల శేషాసాయి రెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి తదితరలు హాజరై నియోజక వర్గ ప్రజానీకం పాడిపంటలతో విరాజిల్లాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతు ఆషాడ మాసంలో గ్రామ దేవతులు కొలువై గ్రామ ప్రజలను చల్లగా చూడాలని పూజలు చేయడం ఆనాయితీగా మారిందన్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి, గౌడన్నల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నవితరణలో పాల్గొన్నారు. సాయంత్రం గౌడన్న మహిళలు ఏడు ఆంతస్థుల బోనంతోపాటు ప్రతి కుటుంబ నుండి బోనాలను ఎంతో అందంగా తయారు చేసి ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సొసైటీ చైర్మెన్ రాజుకుమార్‌యాదవ్, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్‌చైర్మెన్ చిలుములు చిన్న చిన్నంరెడ్డి, మాజీ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుములు వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీరేణుకా యేల్లమ్మ ఆలయ కమీటీ సభ్యులు చంద్రం దుర్గాగౌడు, ఓ. లక్ష్మి నారాయణ గౌడ్, ఓ. పెద్ద యాదాగౌడు, ఓ. రమేశ్ గౌడు, పోన్నం మనోహర్ గౌడు, సత్యనారాయణ గౌడు, ఎం. పుండరీకంగౌడు, చంద్రం వెంకటేశం గౌడు, దుర్గయ్య గౌడు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు కౌడ శ్రీనివాస్‌గుప్తా, పైడి శ్రీధర్ గుప్త, గోల్లకుర్మ సంఘం అధ్యక్షులు లక్ష్మన్‌యాదవ్, వరిగొంతం విజయ్‌గౌడు, భుజిరంపేట యాదాగౌడ్, ఓ.చిన్న లింగంగౌడ్, ధశరథ్‌గౌడ్, ఓ.రవిందర్ గౌడ్, ఓ.యాదాగౌడ్, నల్లాల క్రిష్ణాగౌడ:, నాయిని శ్రీకాంత్ గౌడు, నాండ్ల వెంకటేశంగుప్తా, తిరుమల్లేశలతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతను తీసుకెళుతున్న దృశ్యం



మాట్లాడుతున్న మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ నేతలు

## సిద్దిపేట స్టీల్ బ్యాంకుకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సంతోషం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట స్టీల్ బ్యాంకు అన్ని రాష్ట్రాలలో ఆదర్శంగా నిలిచి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ రోజాశర్మ, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, గుండు భూపేష్, సాయిరాం, సోమిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమిష్టి కృషితో సిద్దిపేటకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. ప్లాస్టిక్ రహితంగా పట్టణాలు,గ్రామాలు అనేది కేవలం నినాదం కాదని అచరణలో అది అమల్లోకి తెచ్చిన ఘనత హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. జాతీయ స్థాయిలో స్టీల్ బ్యాంకు అర్థిక సర్వేలో గుర్తింపు రావడానికి మాజీ మంత్రి హరీష్‌రావు కృషి ఎంతో ఉందన్నారు. మహిళ సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకు నిర్వహణ పాత్ర బాగుందన్నారు. 2014 నుంచి నేటి వరకు సిద్దిపేటకు 45 అవార్డులు వచ్చాయని తెలిపారు. క్యాన్సర్ నియంత్రణ కోసం దూరదృష్టితో స్టీల్ బ్యాంకు ఏర్పాటుకు హరీష్‌రావు శ్రీకారం చుట్టారని తెలిపారు. భారత అర్థిక సర్వేలో సిద్దిపేటకు చోటు దక్కడం సంతోషంగా ఉందన్నారు. విజన్ ఉన్ననాయకుడు హరీష్‌రావుతోనే ఇలాంటి విజయాలు సిద్దిపేట ప్రాంత ప్రజల సొంతం అయ్యాయని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు కనకయ్య, అంజనేయులు,రవిగౌడ్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండుసున్నా

### రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి

**హుస్నాబాద్, జూలై 23, ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణా రాష్ట్రానికి గుండుసున్నా పెట్టిందని రాష్ట్ర మాజీ హౌజ్‌హెడ్ చైర్మెన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి మండిపడ్డారు. మంగళవారం రోజున బడ్జెట్ కేటాయింపుపై ఆయన స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణకు భారీ బడ్జెట్ విడుదల చేస్తారని ఆశించామని,కానీ దక్కింది శూన్యమన్నారు.రూ 48లక్షల ఇరవై ఒక్క వేయి కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికి కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్ద పీఠ వేశారని ఆరోపించారు.బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్థావనే లేకపోవడం బాదాకరమైన విషయమన్నారు.ఈ విషయంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.బడ్జెట్ విషయం పక్కన పెడితే ఆంధ్రప్రదేశ్ పునర్‌విభజన చట్టంలో హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.ములుగు యూనివర్సిటీ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వేకోచ్‌లు గుర్తుకు ఊసే లేదన్నారు.ఏపి,బీహార్ లాంటి రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయించి తెలంగాణ ముఖాన బురద కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రాష్ట్రాలకు నిధులు ఇచ్చినందుకు తమకు బాదలేనది, కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాదాకరమైన విషయమన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి 8మంది ఎంపిలు ఉండి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారన్నారు.రాష్ట్రానికి నిధులు తీసుకురాని ఎంపిలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలి

### -బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్



బిఎంఎస్ ఆవిర్భావ వేడుకల్లో మాట్లాడుతున్న సల్ల శ్రీనివాస్

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):** కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలని బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ ముందు బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ వ్యవస్థాపకుడు దత్తోపంట్ టెంగిడిజి చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాణే పరిశ్రమ బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్ సల్ల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బిఎంఎస్ నాయకత్వంలోనే కార్మికుల సమస్యలు తీరుతాయని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న ఏకైకసంస్థ బిఎంఎస్ అన్నారు. బిఎంఎస్ యూనియన్ రాణే పరిశ్రమ యాజమాన్యాన్ని నిలదీస్తే అధికార సిఐటియు యూనియన్ కార్మికుల పక్షాన మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రాణే యాజమాన్యం తీరు మార్చుకోకుంటే కార్మికుల సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు వి.యాదగిరి, కె.కనకయ్య, ఏ.నాగభూషణం, దేవేందర్, శివకుమార్, దేవయ్య, పరశురాం, ఇమామొద్దీన్, విజయ్‌కుమార్, భాస్కర్, బాలయ్య, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం

**కొల్చారం జూలై 23. ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకం ద్వార గ్రామాల్లో చేపట్టిన ఉపాధీ పనుల పై జరిగే సామాజిక తనిఖీని పారదర్శకంగా చేపట్టాలని మండల పరిషత్ సూపరిండెంట్ విఠల్‌నాయక్ సామాజిర తనిఖీ సిబ్బందికి సూచిం చారు. మంగళవారం కొల్చారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సామాజిక తనిఖీ పై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలో బాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేయాలన్నారు. తనిఖీ సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపిఓ మహిపాల్‌రెడ్డి, ఎస్ఆర్‌పి రవి, పంచాయతీ కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బంది,సామాజిక తనిఖీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ విఠల్‌నాయక్ తదితరులు

## పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం

### -అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్



**చౌడపూర్ జూలై23,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ,ధరణి ద్వారా ధృవీకరించారు.మంగళవారం మండలానికి సంబంధించిన 35 మంది రైతుల రికార్డులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించి ధరణిలో పొందుపరిచారు.అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరిస్తామని అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు.మిగిలిన పెండింగ్ సమస్యలను రికార్డులను పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వాసు చంద్ర,,తహసీల్దార్ ప్రభులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పిఓబి భూసమస్యలను పరిష్కరించాలి

**చౌడపూర్ జూలై23,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని నిషేదిత జాబితాలో ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్పటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.నిషేధిత జాబితాలో ఉన్న పట్టాదారులు భూమిని క్రయ విక్రయాలకు వీలుగా ఉండేలా పరిష్కారం చేయాలని,రైతుల సమస్యల గురించి అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు.ఆర్డివో వాసుచంద్ర,తహసీల్దార్ ప్రభులుకు సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాందాస్,గ్రామ కమిటీ అధ్యక్షుడు చెవ్వ యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,వెంకటయ్య గౌడ్,శేఖర్,వెంకట్ ,యాదయ్య,గోపాల్, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

### పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**చౌడపూర్ జూలై23,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో మంగళవారం ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సర్వే నెంబర్ ఆధారంగా పంటలను జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పరిశీలించారు.వానాకాలంలో వేస్తున్న పంటలను రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర సర్వే నెంబర్ ప్రకారంగా నమోదు చేసుకోవాలని ఆయా పంటలను పరిశీలించి రాసాయన ఎరువులు,మందల వాడకంపై పలు సూచనలు చేశారు.అర్హులైన రైతులందరూ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్,రైతులు పాల్గొన్నారు.

## ఏ నిమిషానికి ఏమి జరుగునో...

### -నందిగామలో గ్రామ సింహాలు హల్‌చల్

### -అనుక్షణం భయం భయం

**నందిగామ జూలై23,ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో గ్రామ సింహాలు హల్‌చల్ చేస్తున్నాయి.ఎక్కడ చూసినా గ్రామ సింహాలు అగుపించడంతో జనం వణికిపోతున్నారు.మండల కేంద్రానికి సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో విక్టరీ ప్లే గ్రౌండ్‌లో షాద్‌నగర్ నుండి ప్రత్యేక వాహనంలో తెచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కుక్కలను వదిలి వెళ్లినట్లు సమాచారం సుమారు 30కి పైగా వచ్చిన గ్రామ సింహాలను చూసిన గ్రామ యువకులు భయాందోళనకు గురయ్యారు.ఎక్కడి నుంచో తెచ్చిన ఈ కుక్కల్లతో గ్రామస్తులు,విద్యార్థులు,అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

### పాఠశాల ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు



కురుమిద్ద ఉన్నత పాఠశాలలో ఆత్మీయ వీడ్కోల సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**యాచారం జూలై23,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని కురిమిద్ద ఉన్నత పాఠశాలలో సుమారు 12 సంవత్సరాలుగా పని చేస్తూ బదిలీ,పదోన్నతి పొంది ఇతర పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల ప్రస్తుత,పూర్వ విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమ అధ్యక్షుడుగా వ్యవహరించిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...చక్కటి ఉపాధ్యాయులు పాఠశాలకు దూరం కావడం ఎంతో బాధగా ఉందని అన్నారు.ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు వారి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ప్రధానోపాధ్యాయులు అచ్చుత్ రెడ్డి మాట్లాడుతూ....బదిలీ పొందిన ఉపాధ్యాయులు నూతన పాఠశాలలో మరింత చక్కగా రాణించాలని అన్నారు.ఈ సందర్భంగా బదిలీ పొందిన వెంకటేశ్వర రావు,అన్నపూర్ణ ,వెంకటాచారి,శోభారాణి పదోన్నతి పొందిన జగన్ మోహన్ ప్రస్తుత ,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.బదిలీ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలకు 10వేల రూపాయలను విలువైన మైక్ సెట్‌ను బహుకరించారు.

## కురుమిద్దలో అమ్మమాట అంగన్‌వాడీ బాట



**యాచారం జూలై23,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్‌సిడిపిఒ శాంత శ్రీ,సూపర్‌వైజర్ తులసి అంగన్‌వాడీ ఆయతో కలిసి గ్రామంలోని చిన్నారులు ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.లోప పోషణ గృహ సందర్శన కార్యక్రమంలో భాగంగా బరువు పెరగని చిన్నారులైనలను వీరు సందర్శించి వారికి కావలసిన సలహాలు సూచనలు సంబంధించిన ఆపపదార్థాలు అందజేశారు.ఆధునిక యుగంలో చిన్నారుల తల్లిదండ్రులు పిల్లల పెంచడంలో ఎన్నో విషయాలు తెలుసుకోలేకపోతున్నారని అంగన్‌వాడీల ద్వారానే మెరుగైన ఆరోగ్యం పొందే అవకాశం ఉందని అంగన్‌వాడీ కేంద్రాల సభ్యులు చేసుకోవాలని కోరారు.

### నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

**కీసర,జూలై23,ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో తిరుమల రాఘవేంద్రనగర్‌లోని మారుతీ గార్డెన్స్ దగ్గన మున్సిపల్ సాధారణ నిధులు 11 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,మారుతీ గార్డెన్స్ ఓనర్ చిన్న,కాలనీ సభ్యులు రమేష్,రవి,రంగనాయకమ్మ పాల్గొన్నారు.

# ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలి

**కుల్కచర్ల జూలై 23, ప్రభాతవార్త :** ముదిరాజులకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం మండల సలహదారు గాదె మహిపాల్ ముదిరాజ్ మండల ట్రెజరర్ కాటన్‌పల్లి మహిపాల్ అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల తహసీల్దార్‌కు ముదిరాజ్ సంఘం నాయకులు మెమోరాండమ్ సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ముదిరాజులకు రిజర్వేషన్ డి నుండి ఎకు మార్చిన జీవో ఎంఎస్ నం 15ను కాంగ్రెస్ పార్టి అభయహస్తం మేనిపెస్టో మరియు కామారెడ్డి బిసి డిక్లరేషన్ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని వారు కోరారు.తెలంగాణ రాష్ట్ర మహసభ రిజిస్టర్ నెంబరు 24.1954కు 15 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజుల యొక్క స్థితిగతులు పరిశీలించి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ముదిరాజులను బిసి డి నుండి బిసి ఎ గ్రూపులోకి మార్చి జివో ఎంఎస్ నెం 15.2009 ద్వార మార్చడం జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో ముదిరాజులు అనేక సంవత్సరాలుగా సామాజిక విద్య ఆర్థిక ఉద్యోగ రంగాలలో వెనుకకు నెట్టివేయబడ్డారని రాష్ట్ర అవతరణ ఉద్యమంలో ముదిరాజులు ముందుండి పోరాటం చేసిన విషయం మరిచి పోరాదని తెలిపారు.ముదిరాజ్ జనాభాలో అత్యధికులు మత్స్యకార వృత్తి,తోటల పెంపకం పైన కావల్‌కారు తదితర రంగాల్లో ఆధారపడి విద్య ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయంగా కూడా వెనుకబడి ఉన్నారని తెలిపారు.గత ప్రభుత్వాలు ముదిరాజులకు తీవ్ర అన్యాయం చేశాయని వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చడంలో మాత్రం అలసత్వం వహించాయని అన్నారు.ఇప్పటి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల మేనిపెస్టోలో పొందు పరిచినట్టుగా కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టుగా ఇప్పటికైనా ముదిరాజులకు న్యాయం జరిగేటట్లు కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 1000కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు.

కార్యక్రమంలో ముజా హిద్పూర్ మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు పోమాల అనంతయ్య, కుస్మస ముద్రం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మహమ్మదాబాద్ లాలు,మండల నాయకులు కొండ అంజనేయులు,మండల ఉపాధ్యక్షుడు బోయిని భీమయ్య,పాత్రికేయులు విజయ్ ,రమేష్,పగిడాల నర్సిములు,రాజు,చెన్నయ్య,బైరం వెంకటయ్య,మోత్కూరి శ్రీని వాసులు,పర్వతపురం శ్రీశైలం,చాపల తిరుపతయ్య,శావుకు శ్రీనివాస్,గుడిసె చందు,నవాబ్‌పేట మహేందర్,బైరం కేషవులు,కె.ధనుంజబ్,కొడిగె చంద్రమౌళి,జిల్లెల అంజిలయ్య, లక్ష్మయ్య,కొత్తపేట శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు జిల్లా ఆసుపత్రి సేవలు బేష్ .!



జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్పా అధికారులు.

### - జిల్లా ఆసుపత్రిని సందర్శించి కాయ కల్పా అధికారుల బృందం

### - జిల్లా ఆసుపత్రి సేవలపై ఖితాబు

**తాండూరు, జూలై 23, ప్రభాతవార్త :**

వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సేవలు బేష్ అంటూ కాయకల్పా అధికారుల బృందం సభ్యులు, అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ దశరథ ఖితాబిచ్చారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రితో పాటు పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిని కాయ కల్పా అధికారుల బృందం సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఆసుపత్రి, ఎంసీహెచ్ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు, ఔట్ పేషేంట్ వార్డు, తదితర వార్డులను సందర్శించి పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను, పరిసరాలను పరిశీలించి ఖితాబిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ దశరథ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రులలో కాయకల్పా అవార్డు ఎంపికలో భాగంగా జిల్లా ఆసుపత్రులను పరిశీలించేందకు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని అన్నారు. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి జిల్లాలో 15జిల్లా ఆసుపత్రిలలో ఇప్పటి వరకు 4 జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం తాండూరులోని జిల్లా ఆసుపత్రిలో సేవలు బేసుగ్గాఉన్నాయని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు, రికార్డులు, పరిసరాలు, వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుందని ఖితాబిచ్చారు. తాండూరు జిల్లా ఆసుపత్రి కాయ కల్పా అవార్డు ఎంపికలో ముందువరుసలో ఉండవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి కాయకల్పా అవార్డుకు ఎంపికైతే ఆసుపత్రి అభివృద్ధికి రూ.60లక్షల వరకు నిధులు మంజూరైతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మూర్తి, వైద్యులు డాక్టర్ ఆనంద్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ దరిమీది రవిశంకర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన డిబీఎంసి సభ్యులు దస్తప్ప

**కొడంగల్,జూలై 23ప్రభాతవార్త**

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడి ్డని ఎస్సీ,ఎస్టీ,మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.దస్తప్ప మరా ్యద పూర్వకంగా కలిశారు.రెండవ సారి డిపీఎంసీ సభ ్యడిగా ఎన్నికైన దస్తప్ప మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కలిసినట్లు తెలిపారు.

## కంది పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రావేత్తలు



హస్నాబాద్‌లో కందిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**కొడంగల్,జూలై 23ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలోని హస్నాబాద్ గ్రామంలో కంది పంట ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్,ఏరరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ యమునారెడ్డిలు మంగళవారం కంది పంటలను పరిశీలించారు.ఇందులో భాగంగా కంది పంటకు గొడ్డు తెగులు(స్టీరిలిటీ మొజైక్)ను గమనించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ తెగులు చాలా ఉద్రుతంగా ఒక వారం రోజుల్లో పొలం అంతటా చాలా తొందరగా కంది పంటలు వేసిన పొలాల్లో వ్యాప్తి చెందే గుణం కలిగి ఉంటుందన్నారు.తద్వారాఇ చాలా వరకు పంట దిగుబడి తగ్గించి అపార నష్టాన్ని కలిగిస్తాయని అన్నారు.ఇందుకుగాను రైతులు అప్రమత్తంగా ఉంటూ ఈ తెగులును అతి త ్వరగా నివారించుకోవాలంటూ రైతులకు సలహాలు,సూచనలు చేశారు.ఈ వ్యాధి సోకిన పిలాల్లోని కంది మొక్కలను సమూలంగా ఏరి పరాయాలని,ఆరోగ్య కరమైన మొక్కలను రక్షించుకోవడానికి డైకోఫోల్ 3-5 గ్రాములు లీటర్ నీటికి లేదా వెట్టబుల్ సల్ఫార్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.అనంతరం వారం రోజుల వ్యవధిలో మరియొక్క సారి పిచికారీ చేసి నివారించుకోవచ్చాన్నారు.ఈ తెగులు యొక్క వ్యాప్తిని క్రమం తప్పకుండా కందివేసిన రైతులు తమ తమ పొలాలనుగమనిస్తు తగు సూచనలు పాటించి నివారించుకోవాల న్నారు. కార్యక్రమంలో ఏడీఏ శంకర్ రాథోడ్,ఏఈఓ పావని,రైతులు మల్లయ్య, బుగ్గప్ప,నర్సింహులు,చిన్న అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిష్టయ్య



మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.కిష్టయ్యకు నియామకపత్రాన్ని అందజేసిన డిఇఓ విజయకుమారి,పాల్గొన్న ఉపాధ్యాయ నాయకుల, పిఇటిల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.కిష్టయ్య (పిడి) నియమితులయ్యారు. జిల్లా పరిధిలోని మౌలాలి ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరక్టర్‌గా ఉన్న బి.కిష్టయ్యను 2024-2025 సంవత్సరానికి జిల్లా ఎస్‌జిఎఫ్ నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఆయన డిఇఓ విజయకుమారి నుంచి నియామపత్రాన్ని స్వీకరించారు. ఎస్‌జిఎఫ్ ద్వారా నిర్వహించే క్రీడలను సక్రమంగ నిర్వహించాలని, విద్యార్థులు క్రీడారంగంలో రాణించేలా కృషి చేయాలని ఆయనకు డిఇఓ సూచించారు. డిఇఓతో పాటు పలువురు ఉపాధ్యాయ నాయకులు ఆయనను అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఎడి లింగానందం, జిహెచ్‌ఎం మౌలాలి సురేశ్, పిఇటిఎ టిఎస్ సెక్రటరీ జి.సత్తిరెడ్డి, మాజీ ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డి.ప్రభాకర్‌రెడ్డి, జి.మదన్‌మోహన్‌రెడ్డి, టి.శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**కీసర,జులై23,ప్రభాతవార్తః**

రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయా ధికారి మాధవిలత తెలిపారు. మంగళవారం ఆమే మాట్లాడుతూ జూన్ 28వ తేదీ వరకు పట్టాపాసు పుస్తకం వచ్చిన కొత్త రైతులకు,ఇంత వరకు రైతు భీమా చేసుకోకపోయిన రైతు లు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రైతులు దరఖాస్తు ఫారం,రైతు పట్టాదారు పాసుపుస్ ్తకం,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్‌కార్డులతో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.18 నుండి 59 సంవత్సరాల లోపు గల రైతులు 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు భీమాకి అర్హులని తెలిపారు.రైతు భీమా ధరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఆగస్టు 5వ తేదీ 2024 అని తెలిపారు.గతంలో భీమా ఉన్న రైతులు మరలా ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.ఏమైనా మార్పులు,చేర్పులు ఉంటే ( ఆధార్ లేదా నామిని చనిపోతే ) మార్పుల కొరకు మాత్రం జులై 30వ తేదీ వరకు చేసుకోవచ్చని తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -సిహెచ్‌సిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తున్నాయని దోమల నివారణ పట్ల నిర్లక్ష్యం చేయకూడదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు. ఘట్‌కేసర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులను ఆయన సందరి ్శంచి నిర్వహణపై ఆరా తీశారు. ఓపీ, ల్యాబ్, ఐసీయూ, ఆక్సిజన్ యూనిట్, ఎక్స్‌రే, ప్రసూతి రూమ్, ప్రత్యేక నవజాత శిశువు, బాలింతలు, పురుషులు, మహిళలు, పిల్లల వార్డులను సందర్శించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, మందుల సరఫరా, ఇతర సదుపాయాలపై సూపరింటెండెంట్ కోట్యానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రిజిస్టర్లను పరిశీలించి ఎలిస పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఈఎన్‌టి విభాగాన్ని విస్తృత పరచాలని సూచించారు. ప్రసూతిపొందిన మహిళలతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. డయాలసీస్ విభాగాన్ని పరిశీలించి వెయిటింగ్ లిస్టులో ఉన్న రోగుల సంఖ్యపై ఆరా తీశారు. రక్తనిధిని సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేసి బ్లడ్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, ప్రాణాంతకమైన వ్యాధులు దోమల వల్ల వస్ ్తాయని వాని నివారణకు ఇంటి పరిసరాలను శుభ్రంగా చూసుకోవాలన్నారు. తొట్లు, పూల కుండీలు, పాత బకెట్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ డాక్టర్ టి.రఘునాధస్వామి, సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్, ఘట్‌కేసర్ మున్సిపల్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, తహశీల్దార్ రజిని, ఎంపిడిఓ గీతారెడ్డి, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డు పరిధిలోని ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని వివేకానంద కమ్యూనిటీహాలులో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ చైర్మన్ మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రజలకు వివిధ 5 రకాల మొక్కలను పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. కాలనీల్లో పచ్చధనం-పరిశుభ్రతను పెంపొందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనాగౌడ్, నాయకులు బండారు రాందాస్, ఎండి.నజీర్, రాజాచారీ, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో పలు చోట్ల జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీకి ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డు పరిధిలోని సర్వేనంబర్లు 310, 400 లలోని రంగారెడ్డి నగర్‌కాలనీలో ఏలాంటి అనుమతి లేకుండా పెంట్‌హౌస్ నిర్మిస్తున్నారని తెలిపారు. మాధవరెడ్డి వంతెన పక్కన సర్వేనంబర్లు 167/1, 167/2 లో నిర్మిస్తున్న గ్రూప్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్‌కు సరైన రోడ్డు లేదని, రైల్వే ట్రాక్ పక్కన ఉందని, మున్సిపల్ నిబంధల ప్రకారం రహదారి నుంచి 30 మీటర్ల దూరం నిర్మాణాలు చేయాల్సి ఉండగా ఉల్లంఘించారని పేర్కొన్నారు. హెచ్‌ఎండిఏ, మున్సిపల్ నియమ, నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు చేస్నున్న వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మల్లేశ్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఈసి శేఖర్ గౌడ్‌కి నామినేట్ పదవి ఇవ్వాలి

### -కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ఆదిభట్ల జూలై23,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసి శేఖర్ గౌడ్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశమయ్యారు.మంచల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నాయకులకు సరైనా ప్రాధాన్యత ఇవ్వడం లేదు అన్నారు.ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీలతో పోరాటం చేసి ఆస్తులు సైతం పోగొట్టుకొని ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తింపు లభించడం లేదని వాపోయారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సీనియర్ పార్టీ నాయకుడు ఈసి శేఖర్ గౌడ్‌కి నామినేటెడ్ పదవి ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచాల్ మండల ఎస్సీ సెల్ నాయకులు సేనావత్ శ్రీనివాస్ నాయక్,సభవత్ రామరావు నాయక్,మంచాల మండల ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొంకని మురళి ,మాజీ సర్పంచ్ సత్యం యాద్, వైయస్సార్ యువసేన నాయకుడు యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలతోనే రైతు లాభాల బాట

### -జిల్లా ఉద్యానవన అధికారి నీరజ గాంధీ

**యాచారం జూలై23,ప్రభాతవార్త :** ఉద్యానవన పంటలతో రైతులు లాభాలు బాటలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి నీరజా గాంధీ పేర్కొన్నారు.మంగళవారం యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఆరుతడి పంటలు,ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్ర,ఉద్యాన ఆధ్వర్యంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై రైతులకు పట్టు పరిశ్రహ ,పండ్ల తోటలు కూరగాయల పంటలపై మెలుకువలు చెబుతూ వారికి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట పరిశోధన హార్టికల్చర్ శాస్రవేత్త శ్రీకృష్ణ,సంజయ్ కుమార్,ప్రమోద్,నవీన్,యాదయ్య, రాములు, పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,జులై23,ప్రభాతవార్తః**

వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు ఎస్వీనగర్ కాలనీలో శ్రీ సాయి అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంచే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.వన మహోత్సవంలో భాగంగా పార్కు స్థలాల్లో,రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు.మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి,నాయకులు బిక్షపతి,పంజాల నర్సింహ్మా,ఏకే నాయుడు,భీమా నాయక్,నర్సింహ్మా,వీరయ్య,చారీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులకు వీడ్కోలు



**అత్తాపూర్ జూలై23,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ జమిల్ అల్తాఫ్ హుస్సేన్,మేనేజర్ రామ్ నర్సింహ రెడ్డిల వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం బుద్వేల్‌లోని జలమండలి కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి హాజరైయ్యారు.ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.జమీల్ సాహెబ్ నగర్‌లోని ట్రాన్స్మిషన్‌కు బదిలీ కాగా రామ్ నర్సింహ రెడ్డి పెద్ద అంబర్‌పేట్ జలమండలి కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల శ్రీధర్,మేనేజర్లు వినాయక్,శ్రావ్య రెడినడ,సాయి రెడ్డి,అబ్ధుల్ ఖాదర్, సిబ్బంది,పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం



**అత్తాపూర్ జూలై23,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో మంగళవారం టీచర్లు అనిత,మాధవిల అంగన్‌వాడీ కేంద్రాలలో అక్షరభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మాజా హాజరై సరస్వతిదేవి పూజ నిర్వహించి చిన్నారులకు అక్షరబ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించి ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ కేంద్రాలలో పోషక విలువలతో కూడి పౌష్టికాహారం అందించడం జరుగుతందని ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను చేర్పించాలని కోరారు.చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిత,అంగన్‌వాడీ టీచర్ కనకవ్వ,అనిత,మాధవి,ఆర్పీ హేమలత,ఆశవర్కర్ లక్ష్మి,రేణుక,మంగ,మణెమ్మ,సునీత శర్మ,సంగీత,ఇంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ బోనాలు...

**షాబాద్, జూలై 23, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని చందన్‌వెళ్లిలో మంగళవారం కట్టమైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. శివసత్తుల పూనకాలు,పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపును నిర్వహించారు. గ్రామస్థులంతా అమ్మవారి ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాల నైవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు చేవెళ్ల స్వామి, బేగరి యాదయ్య, మహేందర్, దయాకర్‌రెడ్డి, శివ,మహేష్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలి

**షాబాద్, జూలై 23, ప్రభాతవార్త :**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని పోతుగల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆశోక్ అన్నారు. పోతుగల్ తాండలలో మంగళవారం పర్యటించి శిథిలావస్థకు చెందిన ఇండ్లలోంచి ప్రజల సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని లేకుంటే ఆశ్రయం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వచ్చి ఉండాలని తాండవాసులకు సూచించారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మంజుల

## స్టీల్ బ్యాంకుతో తగ్గనున్న ప్లాస్టిక్ వినియోగం

### మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు

**సిద్దిపేట అర్బన్, జూలై 23, ప్రభాతవార్త :** ప్రతి ఏటా కేంద్రం వెలువరించే పార్లమెంటు ఎకనామిక్ సర్వే అఫ్ ఇండియా బుక్‌లో సిద్దిపేట స్టీల్ బ్యాంక్ ప్రస్తావన రావడం హర్షించదగ్గ విషయని మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ కనకరాజు, మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి, కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మంతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్నే తన ఆరోగ్యంగా భావించే నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. పట్టణంలో పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని కాలుష్యా నివారణకు మాజీ మంత్రి హరీష్‌రావు చేపట్టిన గొప్ప కార్యక్రమం పట్టణంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టీల్ బ్యాంకుతో ప్లాస్టిక్ వినియోగం తగ్గిపోతుందన్నారు. విన్నూత కార్యక్రమాలకు సిద్దిపేట పట్టణం ఎప్పుడు ముందుంటుందన్నారు. రాష్ట్రంలోని అన్నిపట్టణాలలో స్వచ్ఛబడి, స్టీల్ బ్యాంక్ సేవలు అచరణలోకి తీసుకరావాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు దీప్తీనాగరాజు, గ్యాదరి రవీందర్, సతీష్, బిఆర్ఎస్ నాయకులు గుడాల శ్రీకాంత్‌గౌడ్, తల్లిజ్ శ్రీనివాస్, మెప్మా అధికారులు సాయికృష్ణ, రమ్య, జ్యోతి, పట్టణ అర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బిసి డి నుంచి 'ఎ'లోకి మార్చాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న ముదిరాజ్‌లు

**సిద్దిపేట అర్బన్, జూలై 23, ప్రభాతవార్త :** ముదిరాజ్ కులస్తులను బిసి డి నుంచి బిసి ఏలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిద్దిపేట అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో టిజి ముదిరాజ్ మహాసభ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీజీ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ధర్మ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బీసీ డీ నుంచి ఏలోకి మార్చి హామీని నిలబెట్టుకోవాలన్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ముదిరాజ్‌ల పరిస్థితులను అర్థం చేసు కొని బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు మిద్దె రవి, బైరి యాదగిరి, పరుశరాములు, జంగిటి నర్సింహులు, సునీల్, శ్రావణ్, శ్రీనివాస్, నర్సింలు, నవీన్, శ్రీకాంత్, వెంకట్ పాల్గొన్నారు.

## ఉనికి కోసమే సిపిఎం నేతల విమర్శలు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొమురవెల్లి, జూలై 23, ప్రభాతవార్త :** సిపిఎం నాయకులు తమ ఉనికి కోల్పోతామన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై ఆరోపలు, విమర్శలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి మండిపడ్డారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అర్థం, పర్థం లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సీపీఎం నాయకులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి డబ్బులకు అమ్ముడుపోయి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు సహించరని హెచ్చరించారు. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అమ్ముకున్నారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సీపీఎం నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు లింగపల్లి శ్రీనివాస్, లింగపల్లి కనకరాజు, కాగిత శ్రీనాథరెడ్డి, సార్ల లింగం, బాలయ్య, జంగిటి రవి, జనగాం శ్రీకాంత్, కర్రోల్ల రాజు, బుడిగ బిక్షపతి పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

**చిన్నశంకరంపేట, జూలై 23, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ యువత విభాగం మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ బీహార్, ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లా ఉందన్నారు. 48 లక్షల 21 వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిదులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసేలేదన్నారు. బయ్యారం పరిశ్రమ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకుండా రాష్ట్రాన్ని అవమానించారన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన కోసం నిధులు కేటాయించి, రాష్ట్ర డిమాండ్లను పక్కన పెట్టడం సరికాదన్నారు. 8 మంది ఎంపీలను గెలిపించినందుకు రాష్ట్రానికి బడ్జెట్‌లో నిదులు ఎమైనా కేటాయిస్తారని ఆశపడ్డ ప్రజల నోట్లో మోడి ప్రభుత్వం మట్టి కొట్టిందన్నారు. బిజెపి ఎంపీలు, నాయకులకు రాష్ట్రంపై చిత్తశుద్ది ఉంటే ప్రత్యేక నిధులను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కౌన్సిలర్

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):** సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని గజ్వేల్ డివిజన్ ఎపిడమిక్ సెల్ సభ్యుడు దేవసాని వాసుదేవ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 16వ వార్డులో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 16వ వార్డులోని భూపతిరావు నగర్, బెంగళూరు కాలనీ, కుమ్మరి వాడ, బాలాజీ ఎన్‌క్లేవ్, సిరి ఎన్‌క్లేవ్‌లోగల మురికినీటి కాలువలలో, మురికినీటి గుంటలలో దోమలు లార్వాలను నిర్మూలించుటకు డెమోఫాస్ మందును పిచికారి చేయించారు. అనంతరం 16వ వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వార్డు ప్రజలు జాగ్రత్తగాఉండాలని లేదంటే కలరా, టైఫాయిడ్, మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ సోకే ప్రమాదం ఉందని, లేదంటే ప్రాణాలకు ముప్పు అని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపిడెమిక్ సెల్ సభ్యులు డి.నాగరాజు, కె.దుర్గాగౌడ్, ఫీల్డ్ వర్కర్ ఎన్.రమేష్, ఆశ వర్కర్లు శ్యామల, రాధిక, సుల్తానాబేగం, మున్సిపల్ సిబ్బంది బాలయ్య, సత్తయ్య పాల్గొన్నారు.


దోమల మందు పిచికారి చేయిస్తున్న దుర్గాప్రసాద్, వాసుదేవ్

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న


నిల్వ ఉన్న నీటిలో స్ప్రే చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్ రూరల్, జూలై 23, ప్రభాతవార్త**

ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సఫాయి అప్నా బిమారీ బగావో అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ వార్డులో ఇంటింటికి తిరుగుతూ వాటర్ ట్యాంకులతో పాటు ఇండ్ల బయట ఉన్న పాడుబడ్డ వస్తువులలో ఎక్కువ రోజులుగా నిల్వ ఉన్న నీటిని తొలగించారు. వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో స్ప్రే చేయడంతో పాటు బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు. ప్రతీ ఇంట్లో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరునిల్వ ఉంటే జరిగే జరిగే అనర్థాలను వివరించారు. అంతేకాకుండా ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటాలన్నారు. తద్వారా వచ్చే తరాలకు స్వచ్ఛమైన గాలి అంది ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉందని ఈ కాలుష్యాన్ని మొక్కల పెంపకంతో మాత్రమే నివారించవచ్చని గుర్తుచేశారు. ఇప్పుడున్న పరిస్థితిలో మొక్కలు నాటకుంటే సహజంగా దొరికే గాలిని కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాంటి పరిస్థితులు రాకముందే ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి దానిని కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ ఇన్స్‌పెక్టర్ జాలిగం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ బిక్షపతికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**పటాన్‌చెరు, జూలై 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని జిన్నారం మండల బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ బిక్షపతికి వినతి పత్రాన్ని అందచేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా మండల ఓబిసి అధ్యక్షుడు అగ్రహారం శంకర్ జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త కాపు జగన్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బూత్ అధ్యక్షులు వీరేష్, మహేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలి

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య


మాట్లాడుతున్న సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐ) డిస్పెన్సరీ లోకల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా సిఐటియు అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఈఎస్ఐ ఇన్సూరెన్స్ కార్మికులు సుమారు 50వేల మందికి పైగా ఉన్నారని, వారికి ఆరోగ్య పరమైన సమస్యలు వస్తున్నాయని, గజ్వేల్, ములుగు, మర్కుక్, వర్గల్ మండలాల్లో అనేక పరిశ్రమలు ఉన్నా కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్ళి చూపించుకోవడం ఇబ్బందిగా ఉందని, అందుకే గజ్వేల్ పట్టణంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుచేస్తే బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, సద్దాం, అశోక్, సుధాకర్, రాజు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయు నుంచి ఎన్ఆర్ఎస్‌సి-ఇస్రో సందర్శన

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ జీడిమెట్లలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్‌సీ)-ఇస్రో ఇండస్ట్రియల్ సందర్శను నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగంలో స్పేస్ టెక్నాలజీస్, రిమోట్ సెన్సింగ్‌పై అవగాహన కల్పించడమే ఈపర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వివిధ విభాగాల నుంచి 171 మంది పాల్గొన్నారు. ఏఐ విభాగాధిపతి-కన్వీనర్ డాక్టర్ ఎ.మల్లికార్జున్‌రెడ్డి సూచన మేరకు ఈపర్యటన ప్రారంభమైందని తెలిపారు. భూమి పరిశీలన, అంతరిక్ష అన్వేషణలో రిమోట్ సెన్సింగ్ ప్రాముఖ్యతను హైలెట్ చేస్తూ ఎన్ఆర్ఎస్‌సీ శాస్త్రవేత్తల ఆకర్షణీయమైన ప్రజెంటేషన్లతో ప్రారంభించారు. శాటిలైట్ ఇమేజరీ ప్రాసెసింగ్, వ్యవసాయం, విపత్తు నిర్వహణ, పర్యావరణ పర్యవేక్షణలో దాని అనువర్తనాలను ప్రదర్శించే ప్రదర్శనలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎన్ఆర్ఎస్‌సీ అత్యాధునిక సౌకర్యాలు, మార్గదర్శక పర్యటన శాటిలైట్ కంట్రోల్ రూమ్‌లు, ప్రయోగశాలలను క్షుణ్ణంగా పరిశీలించి ఇక్కడ గ్రౌండ్ బ్రేకింగ్ రీసెర్చ్, డేటా విశ్లేషణపై అవగాహన కల్పించారు.


నియామక పత్రం అందజేస్తున్న పార్టీ అధ్యక్షులు

## బిజెవైఎం మండల అధ్యక్షుడిగా కుమ్మరి గణేష్

**హత్నూర, జూలై 23, ప్రభాతవార్త:** బిజెవైయం హత్నూర మండల అధ్యక్షుడిగా కుమ్మరి గణేష్‌ను నియమించినట్లు బిజెపి మండల అధ్యక్షులు నాగప్రభుగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంతో పాటు అనుబంధ సంఘాలను కూడ పటిష్ట పరుసున్నామని అన్నారు. ఈ సందర్భంగా కుమ్మరి గణేష్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో కన్వీనర్ ఎర్ర సతీష్, బిజెపివైయం నియోజకవర్గం కన్వీనర్ శ్రీకాంత్, ఓబిసి మోర్చ అధ్యక్షులు చందగౌడ్, నాయకులు తోట రాజు మల్లేషయాదవ్ నాగరత్నం, సుజిత్ తదితరులు పాల్గోన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**చిన్నశంకరంపేట, జూలై 23, ప్రభాతవార్త:** రైతులకు అందించిన ఎరువుల వివరాలను ఈ పాస్ మిషన్‌లో నమోదు చేయాలని ఏవో లక్ష్మీ ప్రవీణ్ విత్తన డీలర్లకు సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని ఆగ్రో విత్తన కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీచేశారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న విత్తనాలనే విక్రయించాలని, నకిలి విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులు తీసుకున్న విత్తనాలకు తప్పనిసరిగా రశీదులను తీసుకోవాలన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

**నర్సాపూర్ రూరల్, జూలై 23, ప్రభాతవార్త:** రైతు బీమా పథకం కోసం రైతులు దరఖాస్తు చేసుకొనేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు మరియు గత ఏడాది రైతు భీమాకు నమోదు చేసుకొని రైతులు రైతు భీమా కోసం 18 నుండి 59 మద్య ఉన్నట్లైతే ఆగస్టు 4వ తేదిలోగా మీ క్లస్టర్ వ్యవసాయాధికారికి రైతు భీమా పత్రాలను ఇవ్వాలని తెలిపారు. రైతు భీమా దరఖాస్తు పత్రం, పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను వ్యవసాయా కార్యలయంలో సమర్పించాలని తెలిపారు. రైతు భీమాలో ఎవైన తప్పులు ఉంటే వాటి సవరణకు ఈ నెల 29వరకు అవకాశం ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

### ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఘట్‌కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రుపాయి కూడా కేటాయించకుండా అన్యాయం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికి కేటాయింపుల్లో రాష్ట్రంపై చిన్న చూపు ఎందుకని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలోని ఎన్‌డిఏ సర్కార్ బిజెపేతర రాష్ట్రాల పట్ల పక్షపాతధోరణి అవలంభిస్తూ ప్రజాప్రతినిధులను, ప్రజలను మోసం చేసిందని మాధవరెడ్డి విమర్శించారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్‌షోలో పాల్గొన్న మోడల్స్

# మున్సిపాలిటీలో తవ్వినకొద్దీ అవినీతి : బిజెపి


మాట్లాడుతున్న బిజెపి నేత దరం గురువారెడ్డి

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అవినీతి బయటపడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు దరం గురువారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కరోనా సమయంలో మున్సిపల్ కార్యాలయంలో ఒకరోజు ప్రారంభోత్సవం పేరుమీద అన్ని కిరాయికి తెచ్చిన కుర్చీలు, టెంట్‌హౌజ్ సామాన్లు, ఇన్విటేషన్ కార్ట్స్, చాయ్ బిస్కెట్స్ పేరుమీద దాదాపు రూ.29 లక్షల దొంగ లెక్కలు రాసి బయటపడ్డారని, మున్సిపల్‌లో పని చేస్తున్న సిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసి దోచుకున్నారన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం.326లో పాత ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ కొరకు ఒక షెడ్డును స్పాన్సర్ చేసిన మణికొండ ఇంటి పేరు గల కుటుంబం, ఆ షెడ్డు స్థలంలో అక్రమంగా ఐదు ఇంటి నెంబర్లను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, దానికి సంబంధించి లింగ్ డాక్యుమెంట్ కింద సర్వే నెం.328లో గల ప్రైవేట్ స్థలం డాక్యుమెంట్ చూపించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి వక్ఫ్‌బోర్డు స్థలాన్ని ఆక్రమించుకున్న ఆ కుటుంబానికి దారాదత్తం చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో వస్తున్న ఫిర్యాదుల్లో భాగంగా ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్ కావాలంటే రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు మున్సిపల్ సిబ్బందికి, స్థానిక కౌన్సిలర్లుకు లంచం ముట్టజెప్పకపోతే ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంలేదని విమర్శించారు. మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది 48 గంటల్లో అక్రమంగా దొంగ లెక్కలు చూపి ఖర్చు పెట్టిన రూ.29 లక్షల రూపాయలు మున్సిపల్ అకౌంట్‌లో జమ చేయాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకునేవిధంగా ఏసిబిని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వెంకట్రాంరెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు నాయిని సందీప్, బిజెవైఎం జిల్లా నాయకులు మహిపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

### ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటేశ్వర రాజు

**హుస్నాబాద్, జూలై 23, ప్రభాతవార్త :** గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి గ్రూపులలో స్పాట్ అడ్మిషన్లు పొందడంకోసం ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్, కరీంనగర్ జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి వెంకటేశ్వరరాజు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వరంగల్, కరీంనగర్, సిద్దిపేట జిల్లాలలో గల పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు గిరిజన గురుకుల పాఠశాలల్లో ఇంటర్ చదువుకోవాలనుకుంటే ఒరిజినల్ ధృవపత్రాలను సంబందిత పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌లకు ఈనెల 26వ తేదీలోపు అందజేసి అడ్మిషన్లు పొందాలని సూచించారు.

## సిద్దిపేటలో చేనేత హస్తకళ ప్రదర్శన

**సిద్దిపేట అర్బన్, జూలై 23, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్‌లో ఏర్పాటు చేసినచేనేత హస్త కళా ప్రదర్శనను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు నరేష్ కోరారు. అయన మాట్లాడుతూ దేశంలోనే ఎంపికైన ప్రముఖ హస్తకళ చేనేత కార్మికులతో అల్లికలు చేపట్టిన వస్తువులను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వివిధ రకాల గృహోపకరణ వస్తువులు, డ్రెస్ మెటీరియల్స్ లభిస్తాయన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అక్కన్నపేట ఎస్ఐగా విజయ్‌భాస్కర్

**హుస్నాబాద్/అక్కన్నపేట, జూలై 23, ప్రభాతవార్త :** అక్కన్నపేట నూతన ఎస్ఐగా ఎన్ విజయ్‌భాస్కర్ నియమితులయ్యారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పని చేసిన తాండ్ర వివేక్ బదిలీపై కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు వెల్లడంతో అక్కన్నపేట ఎస్ఐగా కరీంనగర్‌లో విధులు నిర్వహించిన ఎండి ఆసిఫ్ తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికి ఆయనకు ఇక్కడ పోస్టింగ్ దక్కలేదని అందిన సమాచారం మేరకు తెలుస్తోంది. అయితే అక్కన్నపేటకు నూతన ఎస్ఐగా నియామకమైన ఎన్ విజయ్ భాస్కర్ గతంలో సిద్దిపేటలోని త్రీ టౌన్‌లో విధులు నిర్వహించి బదిలీపై అక్కన్నపేటకు వస్తున్నట్లు ఎస్ఐల బదిలీ జాబితాను చూస్తే అర్థమౌతుంది. అయితే ఇక్కడ పోస్టింగ్ కోరుకున్న ఎస్ఐ ఆసిఫ్‌కు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లోని రాజగోపాల్‌పేట ఎస్ఐగా అవకాశం దక్కగా మంగళవారం రోజున ఆసిఫ్ రాజగోపాల్‌పేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా బదిలీపై అక్కన్నపేటకు వస్తున్న ఎస్ఐ విజయ్ భాస్కర్ నేడో, రేపో చార్జ్ తీసుకునే అవకాశం ఉంది.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**ములుగు, జూలై 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు కవితాదేవి సొంత డబ్బులు రూ.70వేలతో ఏకరూప దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కవితాదేవి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు కవితాదేవిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించగా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేంద్రం మొండిచేయి : మాజీ ఎంపిపి

**మర్కుక్, జూలై 23 (ప్రభాతవార్త):** బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్ విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బిజెపికి ఎనిమిది ఎంపి స్థానాలు కట్టబెట్టినా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ నుండి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తెలంగాణ ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు తెస్తారా లేక మంత్రి పదవులకు రాజీనామా చేస్తారా అని అన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రానికి ఆశ చూపి ప్రజల ఓట్లు తీసుకొని అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ పేరు ఎత్తకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ బిజెపి ఎంపిలు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

## కదిరే కృష్ణను అరెస్ట్ చేయాలి


కదిరే కృష్ణ చిత్రపటాన్ని దహనం చేస్తున్న హైందవ సోదరులు

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కదిరే కృష్ణను వెంటనే అరెస్ట్ చేసిచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైందవ సంఘాల ఐక్యవేదిక (హిందూ జాయింట్ ఆక్షన్ కమిటీ సభ్యులు) గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద కదిరే కృష్ణ చిత్రపటాన్ని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామి ఆలయ పురోహితుడు శేషం శ్రీనివాసచార్యులు మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, అతనిపై వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బుక్క రమేష్, నందు పంతులు, గుంటుకు శ్రీనివాస్, సందీప్, మనోహర్‌యాదవ్‌తో పాటు హైందవ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సృజన్మాత్మక రచనలతో సామాజిక చైతన్యం


దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి వేడుకల్లో పాల్గొన్న కాగజ్ మద్దూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు

**నర్సాపూర్ జూలై 23, ప్రభాతవార్త :** సుప్రసిద్ధ కవి దాశరథి కృష్ణమాచార్యుల సృజన్మాత్మక రచనలతో సామాజిక చైతన్యం కల్గించారని ప్రముఖ కవి డాక్టర్ రాయరావు సూర్య ప్రకాష్‌రావు అన్నారు. నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాశరథి శత జయంతి సంవత్సరం సందర్భంగా మంగళవారం జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దాశరథి కవిత్వం రాయడంతో పాటు కథలు, నాటికలు కూడ రాశారని ఆయన తెలిపారు. గాలిబ్ గీతాలను తెలుగు పాఠకులకు అందించిన గొప్ప అనువాదకుడిగా దాశరది అని ఆయన పేర్కొన్నారు. అగ్నిధార, రుద్రవీణ మొదలైన గ్రంథాలను దాశరథి కృష్ణమాచార్యులు వెలువరించారని పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వి.సత్యనారాయణచారి అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందడంతో పాటు ఎన్నో సత్కారాలను పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యూసుఫ్ షరీఫ్, మహేందర్‌రెడ్డి, సురేశ్, సుందరయ్య, వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణచారి, అప్పలనాయుడు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి అండగా నిలిచిన మిత్రులు

**గజ్వేల్, జూలై 23 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్ 16వ వార్డుకు చెందిన బింగి నర్సింలు తన ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలుసుకున్న 1994-95 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు నర్సింలు కుమార్తె పేరుపై పోస్టాఫీస్‌లో రూ.33వేల ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్‌ను నర్సింలుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సంతోషంగా ఉందని, తమ తోటి స్నేహితుడు నర్సింలు ఆర్థికంగా ఇబ్బందులకు గురికావడం బాధాకరమని, నర్సింలు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పి.నరేష్‌గౌడ్, దువ్వల బిక్షపతి, కొలిశాల ఉప్పలయ్య, కె.చిన్న ఉప్పలయ్య, ఎండి.జాంగీర్, దువ్వల బిక్షపతి, యాదగిరి, బింగి రవి, పరశురాములు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

